# పత్రికా ప్రకటన

## ఉద్యోగుల కృషి వల్లనే ప్రజలకు మేలైన సేవలందుతాయి

వి‌ఎం‌ఆర్డి‌ఏ చైర్పర్సన్ ద్రోణంరాజు శ్రీనివాస రావు

వి‌ఎం‌ఆర్డి‌ఏ, డిసెంబర్ 2: ఏ రంగం లోనైనా ఉద్యోగులు చేసే పని తీరుతోనే ప్రజలకు మేలైన సేవలందుతాయని వి‌ఎం‌ఆర్డి‌ఏ చైర్పర్సన్ ద్రోణంరాజు శ్రీనివాస రావు అన్నారు. వి‌ఎం‌ఆర్డి‌ఏ లో జూనియర్ ప్లానింగ్ అధికారి రొంగలి బుచ్చెమ్ నాయుడు నవంబర్ 30 న పదవీ విరమణ గావించినందున వారికి సోమవారం వి‌ఎం‌ఆర్డి‌ఏ కార్యలయం లో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్పర్సన్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ఎప్పటికీ గుర్తింపు ఉంటుందని అన్నారు. వి‌ఎం‌ఆర్డి‌ఏ లో పనిచేసిన ఉద్యోగుల భద్రతకు పెద్ద పీట వేస్తామని అన్నారు. రిటైర్ అయిన రోజునే బెనెఫిట్స్ కూడా అంద చేస్తున్నామని తెలిపారు.

కమిషనర్ పి. కోటేశ్వర రావు మాట్లాడుతూ అంకితభావంతో పనిచేసే ఉద్యోగులు వృత్తి లో తలమునకలై, కుటుంభమ్, వ్యక్తిగత జీవితాలను కొంత కోల్పోతామని, పదవీ విరామణానంతరం వీటికి దగ్గరయ్యే అవకాశం ఉంటుందని అన్నారు. సహ ఉద్యోగులు మాట్లాడుతూ బుచ్చెమ్ నాయుడు అంకిత భావంతో పనిచేసేవారని పేర్కొన్నారు. అనంతరం బుచ్చెమ్ నాయుడు ను ఘనంగా సన్మానిస్తూ, రిటైర్ మెంట్ బెనెఫిట్స్ ను అందజేశారు.

ఈ కార్యక్రమం లో సెక్రెటరీ ఏ. శ్రీనివాస్, చీఫ్ అర్బన్ ప్లానర్ సురేశ్, చీఫ్ అక్కౌంట్స్ అధికారి హరిప్రసాద్, ప్లానింగ్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, ఏ.ఓ లు పాల్గొన్నారు.

జారీ: పిఆర్ ఓ, వి ఎం ఆర్ డి ఏ